TGTEL/25/A0977

# తొవ్వ

స్వాగతం

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

## వలసదారులకు మద్దతుగా సహాయ కేంద్రం

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, జూలై 19:** రాష్ట్రంలోని వ లసదారులు, వారి కుటుంబాల సంక్షేమం, జీవనోపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు మొబైల్ వలస సహాయ కేంద్రాలు దోహదం చేస్తాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. అంతర్జాతీయ వలస సంస్థ , ఆహార, వ్యవసాయ సంస్థ సంయుక్త భాగస్వామ్యంతో అందుబాటులోకి తెచ్చిన మొబైల్ వలస సహాయ కేంద్రం వాహనాలను మంత్రి తుమ్మల హైదరాబాద్‌లో శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ.. నిజామాబాద్, నారాయణపేట జిల్లాల్లో వలస వెళ్లే గ్రామీణ కుటుంబాలకు.. వలసకు ముందు, వలస సమయంలో, తిరిగి వచ్చిన తర్వాత అవసరమైన సమాచారం, సేవలను ఈ వాహనాలు అందిస్తాయని చెప్పారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌దే గెలుపు

### బనకచర్లపై హరీశ్‌వి అబద్ధాలు: మహేశ్ గౌడ్

### కాంగ్రెస్‌లో చేరిన జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ నేతలు

**హైదరాబాద్, జూలై 19:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌దే గెలుపని, భారీ మెజారిటీ ఖాయమని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. బనకచర్ల విషయంలో హరీశ్‌రావు పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం గాంధీభవన్‌లో బీఆర్ఎస్ నేతలు మురళిగౌడ్, సంజయ్‌గౌడ్‌తోపాటు పలువురు కాంగ్రెస్‌లో చేరారు. వీరికి మహేశ్‌గౌడ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇక నుంచి ఏ ఎన్నిక వచ్చినా బీఆర్ఎస్ ఉనికే ఉండబోదన్నారు. కేసీఆర్, కేటీఆర్, కవిత అబద్ధాలతో ప్రజలను మోసం చేశారని విమర్శించారు. హైదరాబాద్‌ను ప్రపంచపటంలో ఉంచేందుకు సీఎం రేవంత్ కృషి చేస్తున్నారని కొనియాడారు. రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షల మేరకే పాలన సాగుతోందని.. అందుకే కాంగ్రెస్‌లో చేరికలు జరుగుతున్నాయని చెప్పారు. కాగా, మహేశ్‌తో ఆదిలాబాద్ జిల్లా నేతలు భేటీ అయ్యారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా మల్లెపూల నర్సయ్యను నియమించినందుకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

సంపుటి : 1 | సంచిక : 343 | ఆదివారం 20-07-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 2 | వెల : 5 రూ/.

## కొత్త టెక్నాలజీతో ఎస్ఎల్‌బీసీ సొరంగం పనుల పునరుద్ధరణ

- ఏడాది వ్యవధిలో 4.8 కిలోమీటర్లు తవ్వాలి
- జలాశయాల నుంచి ఆయకట్టుకు నీళ్లివ్వాలి
- రెండు నెలల్లోపు పదోన్నతుల ప్రక్రియను పూర్తి చేయాలి: ఉత్తమ్



**హైదరాబాద్, జూలై 19:**
నూతన సాంకేతిక పరిజ్ఞానంతో శ్రీశైలం లెఫ్ట్ బ్యాంకు కెనాల్ (ఎస్ఎల్‌బీసీ) సొరంగం పనుల పునరుద్ధరణకు చర్యలు చేపడుతున్నామని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. జాతీయ భౌగోళిక పరిశోధన సంస్థ (ఎన్జీఆర్ఐ), జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా(జీఎసఐ)ల సహకారంతో 10 కిలోమీటర్ల సొరంగ మార్గం పనులను సత్వరంగా పూర్తి చేస్తామన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా నియమించుకున్న ఆర్మీ మాజీ అధికారులు జనరల్ హర్పాల్‌సింగ్, కల్నల్ పరిక్షిత్ మెహ్రాల సేవలను వినియోగించుకుంటామని చెప్పారు. శనివారం సచివాలయంలో అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎస్ఎల్‌బీసీ పునరుద్ధరణ పనులకు అసవరమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. ఏడాది వ్యవధిలో 4.8 కిలోమీటర్ల మేర తవ్వం పనులు పూర్తి చేయాలన్నారు. పనుల్లో అవాంతరాలు ఎదురుకాకుండా ఎన్జీఆర్ఐ శాస్త్రవేత్తల సహకారంతో ఏరియల్ లైడార్ సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు.

# కులగణన డేటాతో సంక్షేమం

## అర్హులైన వారందరికీ పథకాలు ఇచ్చేందుకు వాడతాం

- ఈ డేటా సామాజికంగా తెలంగాణ ఆరోగ్య పరిస్థితిని తెలియజెప్పే మెగా హెల్త్ రిపోర్టు
- కులగణన అధ్యయన నివేదికపై సీఎం రేవంత్‌రెడ్డి.. ప్రభుత్వానికి నివేదిక సమర్పించిన నిపుణుల కమిటీ
- క్యాబినెట్‌లో చర్చించి ఈ నెలాఖరులో విడుదల.. ఆయా రంగాల్లో ప్రాతినిధ్యంపై మంత్రులకు ప్రజెంటేషన్
- నివేదికలో 242 కులాల వెనుకబాటుతనంపై ర్యాంకింగ్!




**హైదరాబాద్, జూలై 19:** కులగణన వివరాలను అధ్యయనం చేసి స్వతంత్ర నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా రాష్ట్రంలో అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఇది కేవలం గణాంక సమాచారం కాదని, సామాజికంగా తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య పరిస్థితిని తెలియజెప్పే మెగా హెల్త్ చెకప్ నివేదిక అని వ్యాఖ్యానించారు. తమ నాయకుడు రాహుల్‌గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో కులగణనను విజయవంతంగా నిర్వహించామని చెప్పారు. రాష్ట్రంలోని బలహీన వర్గాల అభ్యున్నతికి ఈ నివేదిక ఉపయోగపడుతుందన్నారు. ఆయా వర్గాల స్థితిగతుల విషయంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల మధ్య వ్యత్యాసాలకు కారణాలను కూడా అధ్యయనం చేయాలని ఈ సందర్భంగా ఆయన నిపుణుల కమిటీని కోరారు. ప్రజల అవసరాలను గుర్తించి సరైన సూచనలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కులగణన గణాంకాలను అధ్యయనం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నియమించిన స్వతంత్ర నిపుణుల కమిటీ శనివారం 300 పేజీల నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. ఈ సందర్భంగా కమిటీ ఛైర్మన్ మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శనరెడ్డి, సభ్యులు సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇతర మంత్రులతో భేటీ అయ్యారు. తెలంగాణ కులగణన సర్వే చరిత్రాత్మకమని, ఇది దేశానికి మార్గదర్శి అవుతుందని కమిటీ కమిటీ అభిప్రాయపడింది. సర్వే శాస్త్రీయంగా, విశ్వసనీయంగా ఉందని పేర్కొంది. తమ అధ్యయన నివేదికలోని అంశాలను కమిటీ సీఎంకు వివరించింది. విద్య,ఉద్యోగ, రాజకీయ రంగాల్లో ఆయా వర్గాల ప్రాతినిధ్యాలు ఏ విధంగా ఉన్నాయన్న అంశంపై ప్రజెంటేషన్ కూడా ఇచ్చారు. కమిటీ నివేదికను ఈ నెల 25 లేదా 26 తేదీల్లో జరిగే మంత్రివర్గ సమావేశంలో చర్చించిన తర్వాత ప్రజల కోసం విడుదల చేస్తారు. రాష్ట్ర ప్రభుత్వం 2024 ఫిబ్రవరిలో కులగణన నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఏడాది వ్యవధిలో కార్యక్రమాన్ని పూర్తి చేసింది. వివరాలను అసెంబ్లీలో ఆమోదించిన తరువాత అందులోని గణాంకాల అధ్యయనం కోసం మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి అధ్వర్యంలో 11 మంది సభ్యులతో స్వతంత్ర్య నిపుణుల కమిటీని వేసింది.

# బీ కేర్‌ఫుల్ కొడకా...

- శత్రువుతో కోట్లాడేవాన్ని, కడుపులో కత్తులు పెట్టుకొని కోట్లాడే సంస్కృతి మాకు లేదు
- ఎంపీ ఈటెల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు



**మేడ్చల్ మల్కాజిగిరి, జులై 19**
ఈటల రాజేందర్ తన నివాసంలో కలిసిన హుజురాబాద్ బీజేపీ నేతలు, కార్యకర్తల తో కలిసి ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ సముద్రం తుఫాను వచ్చే ముందు ప్రశాంతంగా ఉంటుంది, మౌనంగా ఉండే వాన్ని బలహీనునిగా చూడవద్దు. పిచ్చి వేషాలు వేస్తే నష్టం ఎవరికో మీకు తెలుస్తుంది. నా జోలికి రావద్దు, అడ్డు రావద్దు. శామీర్ పేట భారతీయ జనతా పార్టీ అడ్డా. ఇక్కడ ఎంపీనీ నేను. మోడీ గారు మొదట ప్రచారం చేసిన గడ్డ ఇది. పార్టీకి ఊపిరి పోసే గడ్డ. రేపటి గెలుపుకు సంకేతం ఇచ్చే అడ్డా. ఎవడో సైకో, శాడిస్ట్ ఏదో పెడుతున్నారు.. వాడు ఎవడు, ఏ పార్టీ వాడు, ఎవరి అండతో సోషల్ మీడియాలో పెడుతున్నారు. బీ కేర్ఫుల్ కొడక. శత్రువుతో కోట్లాడేవాన్ని. కడుపులో కత్తులు పెట్టుకొని కోట్లాడే సంస్థుతి మాకు లేదన్నారు. గ్రామంలో క్రెడిబులిటీ ఉన్న లీడర్ లేకపోతే పార్టీ బ్రతకదు అని నమ్మిన వాన్ని నేను. ఈ దేశానికి మోడీ గారే దిక్కు అని ఎందుకు అంటున్నారు.. ఆయన ప్రజల హృదయాలు గెలుచుకున్నారు కాబట్టి అంటున్నారు. వ్యక్తి ఎదగకుండా... గ్లామర్ లేకుండా పార్టీలు ఎదగవు. నాయకుడు అంటే మానవ సంబంధాలతో ఉండాలి. మానవ సంబంధాలు మీకేం తెలుసు. మీద మీద ఉండే డ్రామా కంపెనీ కాదు మేము.గుర్తించి టికెట్ ఇస్తే సరే.. లేదంటే వార్డు మెంబర్ నుండి సర్పంచ్.. ఎంపీటీసీ నుండి ఎంపీపీ వరకు, జడ్పీటీసీ నుండి జెడ్పీ చైర్మన్ వరకు అన్నీ ప్రజల ఆశీర్వదించి గెలిపిస్తారు అనే నమ్మకం ఉంది. హుజురాబాద్ అంటే నా కుటుంబం. నాయకుడు ప్రజలు కుటుంబంలాగ కల్చర్ మనది. సోషల్ మీడియా నమ్ముకొని, అబద్దాల పునాదుల మీద బ్రతికే కుట్రలు కుతంత్రాల మీద కొంతమంది బ్రతుకుతున్నారు. నాది స్ట్రెయిట్ ఫైట్, స్ట్రీట్ ఫైట్ ఉండదు. ధీరుడుతో కోట్లాడతాం.. కుట్రదారులతో కాదు.

మిగతా 2లో...

## రాష్ట్రపతి సందేహాలపై 22న సుప్రీం విచారణ

- బిల్లుల ఆమోదంపై కోర్టులు గడువు విధించవచ్చా?
- రాష్ట్రపతి సంధించిన 14 ప్రశ్నలపై విచారణ - బిల్లుల ఆమోదానికి గడువు అంశంలో
- రాష్ట్రపతి సందేహాలపై - 22న సుప్రీంకోర్టు విచారణ



న్యూఢిల్లీ, జూలై 19: అసెంబ్లీలు తీర్మానించిన బిల్లులను నిర్ణీత వ్యవధిలో ఆమోదించాలంటూ కోర్టులు రాష్ట్రపతికి గడువు విధించగలవా? అన్న సందేహాలపై సుప్రీంకోర్టు ఈ నెల 22న విచారణ జరపనుంది. ఇందుకోసం అయిదుగురు సభ్యులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటయింది. ఈ ధర్మాసనంలో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ విక్రంనాథ్, జస్టిస్ పి.ఎస. నరసింహ, జస్టిస్ అతుల్ ఎస్ చందూర్కర్‌లు సభ్యులుగా ఉన్నారు. రాష్ట్ర అసెంబ్లీలు ఆమోదించిన బిల్లులను ఆయా రాష్ట్రాల గవర్నర్లు ఆమోదం కోసం రాష్ట్రపతికి పంపినప్పుడు వాటిపై మూడు నెలల్లోగా నిర్ణయాన్ని వెలువరించాల్సి ఉందని ఏప్రిల్ 8న సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. తమిళనాడు గవర్నర్ బిల్లులను ఆమోదించకుండా తొక్కిపెడుతున్నారన్న ఆరోపణలపై దాఖలైన కేసులో ఈ ఆదేశాలు ఇచ్చింది. అయితే న్యాయస్థానాలు రాష్ట్రపతికి ఈ విధంగా గడువు వి?ధించగలవా అన్న సమస్య తలెత్తింది. దాంతో రాష్ట్రపతి ముర్ము రాజ్యాంగంలోని ఆర్టికల్ 143(1) ప్రకారం ఈ సందేహాలు తీర్చాలని కోరుతూ సుప్రీంకోర్టుకు లేఖ రాశారు. జులై 22న పంపిన 'ప్రెసిడెన్షియల్ రిఫరెన్స్'లో 14 కీలకమైన ప్రశ్నలను ప్రస్తావించి అభిప్రాయాలు చెప్పాలని కోరారు. వీటిపైనే సుప్రీంకోర్టు విచారణ జరపనుంది.



## మరాఠీ రాకపోతే చెంపదెబ్బలే : రాజ్ ఠాక్రే

**ముంబై, జూలై 19:** తమ రాష్ట్రంలో ఉంటూ మరాఠీ భాష రాని స్థానికేతరులకు మహారాష్ట్ర నవనిర్మాణ సేన(ఎంఎన్ఎస్) చీఫ్ రాజ్ ఠాక్రే తాజాగా మరో వార్నింగ్ ఇచ్చారు. మరాఠీని అర్థం చేసుకోలేని వాళ్లకు గట్టి చెంపదెబ్బ తప్పదన్నారు. నేరుగా చెవిలో మాట్లాడినా మరాఠీని అర్థం చేసుకోలేకపోతే ఆ చెవి కిందే చెంప చెళ్లుమంటుందని ఆయన అన్నారు. ఇటీవల ముంబైలో మరాఠీ మాట్లాడని ఓ వ్యాపారస్తుడిపై తమ పార్టీ కార్యకర్తలు దాడి చేయడాన్ని ఆయన సమర్థించారు. మీరా భయందర్‌లో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ "ఆ వ్యాపారస్తుడి వైఖరి కారణంగానే అతడిపై దాడి జరిగింది.

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు సిట్ రెండో నోటీసు



**హైదరాబాద్, జూలై 19:** ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు చేస్తున్న సిట్ అధికారులు బీఆర్ఎస్ నేత, మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు శనివారం రెండో నోటీసు జారీ చేశారు. వారం రోజుల్లో ఆయనకు అనుకూల మైన సమయంలో సిట్ విచారణకు హాజరుకా వాలని కోరారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆయన వాంగ్మూలాన్ని నమోదు చేయాల్సి ఉందని పేర్కొన్నారు. విచారణకు వచ్చే తేదీ, సమయాన్ని దర్యాప్తు అధికారికి ముందు తెలియజేయాలని నోటీసులో సూచించారు. ఈ నెల 14న జారీ చేసిన నోటీసులో రెండు రోజుల్లో విచారణకు రావాలని సిట్ అధికారులు ప్రవీణ్ కుమార్‌ను కోరారు. అయితే సిట్ నోటీసు విషయాన్ని ఆయ న తన 'ఎక్స్' ఖాతా ద్వారా అందరికి తెలిపినప్ప టికీ విచారణకు మాత్రం హాజరుకాలేదు. ఈ క్రమంలో ఆయనకు రెండో నోటీసు జారీ అయింది.

## భారత్ పాక్ ఘర్షణలో 5 యుద్ధ విమానాలు కూలిపోయాయి

### మరోమారు ట్రంప్ సంచలన వ్యాఖ్యలు



న్యూఢిల్లీ, జూలై 19: పహల్గాం ఉగ్రదాడి తర్వాత 'ఆపరేషన్ సిందూర్'తో భారత్.. దానికి ప్రతీకారంగా పాకిస్థాన్ చేసిన దాడుల్లో 5యుద్ధ విమానాలు కూలిపోయాయంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తన జోక్యంతోనే ఇరుదేశాల మధ్య వివాదం సమసిందని పునరుద్ఘాటించారు. ట్రంప్ జోక్యం వార్తలను భారత్ ఇదివరకే ఖండించిన విషయం తెలిసిందే! అయితే, తానే యుద్ధాన్ని ఆపానని, గడిచిన ఆర్నెల్లలో ఎన్నో ఘర్షణలను అడ్డుకున్నట్లు ట్రంప్ తాజాగా మళ్లీ ప్రకటించారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత కూలినట్లు చెబుతున్న ఐదు యుద్ధ విమానాలు ఏ దేశానికి చెందినవనే విషయాన్ని ఆయన వెల్లడించలేదు. శుక్రవారం రాత్రి ట్రంప్ తన అధికారిక నివాసం(వైట్‌హౌస)లో రిపబ్లికన్ సెనేటర్లకు విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. "భారత్-పాక్ ఘర్షణలో 4-5 యుద్ధ విమానాలు కూలిపోయాయి. ఐదు అని నాకు గుర్తుంది. అవి రెండూ(భారత్, పాక్) అణ్వాయుధ దేశాలు. పరిస్థితి జటిలంగా మారుతుండడంతో మేం వాణిజ్యం ద్వారా సమస్యను పరిష్కరించాం" అని వ్యాఖ్యానించారు. ట్రంప్ చేసిన తాజా వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ మండిపడింది. దీనిపై ప్రధాని మోదీ పార్లమెంట్ సాక్షిగా స్పష్టతనివ్వాలని డిమాండ్ చేసింది. "మోదీజీ.. ఆ ఐదు విమానాల సంగతేంటి?" అని రాహుల్ ఎక్స్‌లో పోస్టు చేశారు. "పార్లమెంట్ సమావేశాలకు రెండ్రోజుల ముందు.. మళ్లీ ట్రంప్ మిసైల్ పేలింది. ట్రంప్ ఈ అంశంపై మాట్లాడడం ఇది 24వ సారి" అని జైరామ్ అన్నారు.

## ఓఆర్ఆర్ వెలుపలకు కాలుష్య కారక పరిశ్రమలు

### హౌసింగ్ బోర్డు ఇళ్ల ధరలు సామాన్యులకు అందుబాటులో ఉండాలి: భట్టి

**హైదరాబాద్, జూలై 19:** ఔటర్ రింగు రోడ్డు(ఓఆర్ఆర్) లోపల ఉన్న కాలుష్య కారక పరిశ్రమలన్నింటినీ ఓఆర్ఆర్ వెలుపలకు తరలించే ప్రక్రియను వేగవంతం చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. ఆదాయ వనరుల సమీకరణపై ఏర్పాటైన క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం శనివారం సచివాలయంలో జరిగింది. కమిటీ సభ్యులైన మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. పరిశ్రమల తరలింపునకు సంబంధించి విధివిధానాలు, తరలింపు క్యాలండర్‌ను రూపొందించాలని సూచించారు. తరలింపు ప్రక్రియకు తుది గడువును ఖరారు చేయాలని సబ్ కమిటీ సభ్యులు అధికారులను ఆదేశించారు. గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలోని రాజీవ్ స్వగృహ ఇళ్లు, హౌసింగ్ బోర్డు ఆధీనంలోని ఖాళీ స్థలాల విక్రయాలను మంత్రులు సమీక్షించారు. హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో కొనసాగే బహిరంగ వేలం ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని అధికారులకు మంత్రులు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల సర్వే.. దేశ దిశను మార్చనుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.

## గద్దెలు మార్చకుండానే ఆధునికీకరణ

**హైదరాబాద్,జూలై 19**



ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారం సమ్మక్క-సారలమ్మ వనదేవతల గద్దెల మార్పు లేకుండానే ఆలయ పరిసరాల ఆధునికీకరణ పనులు చేపడతామని మంత్రి సీతక్క తెలిపారు. పూజారుల కోరిక మేరకు ఆలయ ప్రాంగణంలో ఆధునీకరణ పనులు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందని, జాతరకు వచ్చే భక్తుల రాకపోకలకు ఎలాంటి అడ్డంకులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. ఆధునికతతో పాటు ఆదివాసి సంప్రదాయాలను గౌరవించేలా ప్రణాళిక సిద్ధం చేస్తామన్నారు. అన్ని మార్గాల్లో ఆదివాసీ పోరాట యోధుల విగ్రహాలను ప్రతిష్ఠిస్తామన్నారు.

# రైతులకు ఏరువాక సాగు బడి కార్యక్రమం ఏర్పాటు

## మండల వ్యవసాయ అధికారి భోగ .శ్రీనివాస్



**తొవ్వ, ప్రతినిధి, ఖానాపూర్, జూలై,19:**
అశోక్ నగర్ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో, ఏరువాక-సాగుబడికార్యక్రమంలో భాగంగా, గ్రామ రైతులకు వివిధ పంటల పైన సమగ్ర యాజమాన్య పద్ధతులు అవగాహన కల్పించడం జరిగింది. దీనిలో భాగంగా, నానో డిఏపి మరియు నానో ప్లస్ ద్రవరూప యూరియా యొక్క ఉపయోగాలు వివరిస్తూ, ఇవి రెండు పర్యావరణహితమని, నేలకు ఏ విధమైన కాలుష్యాన్ని తలపెట్టవని తెలపడం జరిగింది. అలాగే, పంటలపై డిఏపి మరియు యూరియా బస్తాల రూపంలో వాడకం తగ్గించి, ద్రవరూప డిఏపి %ఌ% ద్రవ రూప నానో ప్లస్ యూరియాను పంటలపై స్ప్రేయర్ల ద్వారా మరియు డ్రోన్ల ద్వారా పిచికారి చేసుకుంటే, పర్యావరణానికి ఏ విధమైన నష్టం ఉండకుండా ఆరోగ్యమైన ,నాణ్యమైన పంట దిగుబడిని పొందవచ్చని తెలిపారు. అలాగే, ప్రభుత్వం నుండి యూరియా బస్తాల సరఫరా నిరంతరాయంగా, ప్రణాళిక బద్ధంగా ఉంటుందని, పంట దశను అనుసరించి ప్రతి రైతుకు అందజేయబడతాయని తెలిపారు. గత వానకాలం 2024 లో, ఈ రోజు వరకు ఖానాపూర్ మండలములో రైతులకు 369 మెట్రిక్ టన్నుల యూరియా అందజేయడం జరిగింది.అదేవిధముగా ,వానాకాలం 2025, అనగా ఈ సీజన్లో, ఈరోజు వరకు 700 మెట్రిక్ టన్నుల యూరియా అందజేయడం జరిగిందని తెలిపారు. కాబట్టి రైతులు ఎలాంటి ఆందోళనలకు గురికావలసిన అవసరం లేదని, పంటలకు తగినంత యూరియా ఖచ్చితంగా రైతులకుఅందించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి, ఖానాపూర్ భోగ శ్రీనివాస్, సొసైటీ డైరెక్టర్ జాడి అచ్యుతం , రైతులు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారుల జీవనోపాధి కాపాడండి

**- ముత్యాలమ్మ గుడి జంక్షన్ ఏర్పాటుపై పునరాలోచించండి**

**- సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి. అజయ్**



**తొవ్వ, మహబూబాబాద్ ప్రతినిధి జులై 19**
: మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కొరివి రోడ్ బంధం చెరువు దగ్గర గత 30 ఏళ్లుగా గుంచిలు నిర్మించుకొని జీవనం సాగిస్తున్న చిరు వ్యాపారస్తులకు మున్సిపాలిటీ సిబ్బంది నోటీసులు ఇచ్చి హుటాహుటిన ఖాళీ చేయాలని నోటీసులు ఇవ్వగా శనివారం సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి. అజయ్ సారధి రెడ్డి ఆధ్వర్యంలో గుంచీదారులు మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ ను కలిసి సమస్యను వివరించి వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ... గత 30 ఏళ్లుగా గుంచీలు నిర్మించుకొని వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న చిరు వ్యాపారస్తులను ఇబ్బందులు పెట్టొద్దన్నారు. వారి జీవనోపాధిని కాపాడాలని కమిషనర్ ను కోరారు. ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా తమ యొక్క జీవనాన్ని కొనసాగిస్తున్నారని చిన్న బతుకుల మీద దెబ్బకొట్టొద్దని ఎన్నో ఏళ్లుగా వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న వారి కుటుంబాలను రోడ్డు మీద పడేయొద్దని కమిషనర్ కు విన్నవించారు. స్పందించిన కమిషనర్ సమస్యను తెలుసుకొని చిరు వ్యాపారస్తులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ముత్యాలమ్మ గుడి జంక్షన్ పై పునరాలోచించాలని కమిషనర్ ను ఆయన కోరారు. ఆ ప్రాంతంలో నిత్యం పలు కార్యక్రమాలు జరుగుతుంటాయి. జిల్లా కోర్టు సమయాదాయం, అంబేద్కర్ విగ్రహం, తెలంగాణ అమరవీరుల స్తూపం, ముత్యాలమ్మ తల్లి గుడి ఉన్నాయి. ఆ ప్రాంతంలో నిత్య వేలాదిమంది రాకపోకలు కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. ఆ ప్రాంతంలో జంక్షన్ పై పునరాలోచించి, యధావిధిగా కొనసాగించాలని కమిషనర్ ని బి. అజయ్ సారధి రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్, రేశపల్లి నవీన్, కోటి సురేష్, రవి, సర్వేష్, గోపాల్, సైదులు, వెంకన్న, రఘు, ఫక్రుద్దీన్, సుమన్, రవి, వీరభద్రం, మహేష్, ఉపేందర్, నవీన్, నాగరాజు, రామకృష్ణ, రాంబాయి, సుమన్, ప్రభాకర్, గోపి, వంగూరి నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ భవనాలకు నిధుల మంజూరు చేయాలి

## పంచాయతీ రాజ్ మంత్రి ని కలిసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి.



**తోవ్వ, పాలకుర్తి. జూలై 17బీ**
పెద్దవంగర మండలంలో అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ భవనాలకు వెంటనే నిధుల మంజూరు చేయాలనీ పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ శాఖమంత్రి సీతక్కను కోరారు.. శనివారం పెద్దవంగర మండలంలో నిర్మాణంలో ఉన్న ఎంపీడీఓ, ఎమ్మార్వో కార్యాలయ భవనాలు తుది దశకు చేరుకున్నప్పటికీ నిధుల కొరత కారణంగా పనులు నిలిచిపోయయని . ఈ నేపథ్యంలో సంబంధిత భవనాల నిర్మాణాన్ని పూర్తిచేయడానికి తగిన నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు పెద్దవంగర మండలంలో ప్రభుత్వ సేవల బలపరిచే క్రమంలో ఈ భవనాలు పూర్తి కావడం ఎంతో అవసరం. ప్రజలకు సౌకర్యవంతమైన సేవలు అందించాలంటే ఆధునిక భవన సదుపాయాలు తప్పనిసరి. ఇటీవలి కాలంలో భవన నిర్మాణం నిలిచిపోవడంతో అధికారులు కూడ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని అన్నారు..మంత్రి సీతక్క ఈ వినతిని సానుకూలంగా పరిశీలిస్తూ, సంబంధిత శాఖలతో చర్చించి అవసరమైన నిధులు త్వరితగతిన మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చార

# మండల సమగ్ర అభివృద్ధికై పోరాడుదాం: గోద శ్రీ రాములు




**యాదాద్రి జిల్లా: వలిగొండ: తోవ్వ ప్రతినిధి :జులై 19**
వలిగొండ మండలం కౌన్సిల్ సమావేశం వర్కింగ్ జర్నలిస్టు ప్రెస్ క్లబ్ కార్యాలయంలో సల్వాద్రి రవీంద్ర అధ్యక్షతన జరిగినది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు పాల్గొని మాట్లాడుతూ వలిగొండ మండలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మూసి ప్రక్షాళన, పిలాయిపల్లి కాలువ ఇరిగేషన్ సంబంధించిన కాలువలు చెక్ డ్యాం లు రైతులకు ఉపయోగపడేటువంటి నీరును అందించాలని సాగునీరు కోసం ఈ మండలంలో ఉన్న వేలాది ఎకరాల భూములకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా 4 వ మహాసభలు వలిగొండలో జరపాలని నిర్ణయించారు ఈ మహాసభ కు ప్రతినిధులు, బహిరంగ సభ ఏర్పాటు ముమ్మరంగా సాగించాలని తక్కువ సమయంలో ఎక్కువ పని చేయాలని కార్యకర్తలను కోరారు ఈ మహాసభ యాదాద్రి భువనగిరి జిల్లా అన్ని మండలాలలో ప్రజలు,నిరుపేదలు రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చర్చించబడతాయని భవిష్యత్తులో యాదాద్రి జిల్లా అన్ని రంగాలలో కమ్యూనిస్టు పార్టీ , ప్రజాసంఘాల నిర్మాణం చేస్తూ ప్రజల్ని చైతన్యం చేసి ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని ఉధృతమైన కార్యక్రమాలు తీసుకోవటానికి ఈ మహాసభలో చర్చలు జరుగుతాయి .జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంలో సర్పంచులు ,ఎంపీటీసీలు ,జడ్పిటిసిలు బలమున్న ప్రాంతాలలో సిపిఐ పోటీ చేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శిలు యానాల దామోదర్ రెడ్డి, బోలగోని సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్, కొల్లూరు రాజయ్య, ఎండి ఇమ్రాన్, సిపిఐ మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి, మండల సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్, మండల కౌన్సిల్ సభ్యులు పోలెపాక యాదయ్య,బాలగోని సత్యనారాయణ, అంబటి అంజయ్య, పులిపలుపుల మల్లేశం, కట్ల యాదగిరి, కోయగుర రామ్మల్లు, సుద్దాల సాయికుమార్, యాస జనార్దన్ రెడ్డి, బత్తుల బిక్షపతి, సలగంజి కృష్ణ కుమార్, చొప్పరి వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు

# మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత



**తొవ్వ, కేసముద్రం, జూలై 19:**
మండలంలోని కల్వల గ్రామానికి చెందిన ఆరేపు వెంకటమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయాన్ని తెలుసుకున్న కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి ఆదేశాల మేరకు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు గండి శ్రీనివాస్ 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెరమాండ్ల ఎల్ల గౌడ్, పెదగాని రవి, మేక వెంకన్న, దాసరి వీరస్వామి, వేల్పుల యాకయ్య, జల్లే వెంకటయ్య, ఆరేపు వీరయ్య, పారానంది శ్రీను, జల్లే పుల్లయ్య మరియు యూత్ సభ్యులు ఆరేపు అనూఫ్, ఆరేపు ప్రవీణ్, జల్లె భాష తదితరులు పాల్గొన్నారు.

# గురుకులంలో న్యాయ విజ్ఞాన సదస్సు





**తొవ్వ,కేసముద్రం,19:**
కేసముద్రం మున్సిపల్ న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమం శనివారం మహబూబాబాద్ అడిషనల్ జె ఎఫ్ సి ఎం ఏ. కృష్ణ తేజ ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల మరియు కళాశాల నందు సుమారు 150 మంది పిల్లలకు చట్టాలపై అవగాహన మరియు రాగింగ్. గంజాయి డ్రగ్స్ ఆల్కహాల్ వంటి దురాలవాట్లు చేసుకోవద్దని చదువుపై శ్రద్ధ చూపాలని షీ టీమ్స్ డయల్ 100, బాల్యవివాహాలు మొదలగు అంశాలపై అవగాహన సదస్సు కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎండి అజీమ్ మరియు గురుకులం ప్రిన్సిపాల్ కె, హర్షిత స్థానిక ఎస్సై మురళీధర్ రాజ్,సెకండ్ ఎస్సై నరేష్ , పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాలకు అండగ

# పాలకుర్తి జేజేమ్మ భరోసా.

## పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝూన్సీ-రాజేందర్ రెడ్డి





**తోవ్వ, పాలకుర్తి,ప్రతినిధి జులై 19బీ**
పెద్దవంగర మండలం చిన్న వంగర గ్రామంలో టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝూన్సీ-రాజేందర్ రెడ్డి పర్యటించి ఆయా మండలాల బాధిత కుటుంబాలకు అండగ వుండి ఆర్థిక సహాయం అందజేశారు. చిన్న వంగర గ్రామంలో వల్లపు అశోక్ ఇటీవలే మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించి అండగా ఉంటానని హామీ ఇచ్చారు తదనంతరంపాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝూన్సీ-రాజేందర్ రెడ్డి జలగం మల్లేష్ ఇటీవలె మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందిచారు బొమ్మెర బిక్షపతి ఇటీవలె మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించారు ఈ కార్యక్రమంలో బ్లాక్ మండల అధ్యక్షులు, పెద్దవంగర మండల నాయకులు, మహిళ నాయకులు, యువజన నాయకులు, సోషల్ మీడియా నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, గ్రామ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు..

# కళ్యాణ్ స్కూల్ లో ఘనంగా బోనాల పండుగ




**తోవ్వ, డెస్క్, పఠాన్ చెరు, జులై 19**
పటాన్ చెరు,సాయి కాలనీలోని కళ్యాణ్ పాఠశాలలో, ప్రిన్సిపాల్ థాకూరు కిన్నెర,ఆధ్వర్యంలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. బోనాల పండుగ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమైన పండుగని, తెలంగాణ అంటేనే సంస్కృతి సాంప్రదాయాలకు నిలయం అని విద్యార్థులకు చదువుతోపాటు, మన సాంప్రదాయాలు సంస్కృతి తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. విద్యార్థులు తయారుచేసిన బోనాలను ఊరేగింపుగా విద్యార్థులతో వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,సాయి కుమారి, సుప్రియ, తులసి, ఇంద్ర,జారీనా, లిఖిత, భాగ్యలక్ష్మి, స్వాతి, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# జాగ్రత బిడ్డ. నా జోలికి వస్తే మంచిగుండదు

**- కడుపులో కత్తులు పెట్టుకొని కౌగిలించుకునేటోళ్ళే కనబడుతున్నారు...**

**- తనపై సోషల్ మీడియాలో కుట్రలు చేస్తున్నారు**

**- సొంత పార్టీ నేతలపై ఈటల రాజేందర్ ఫైర్.**



**తోవ్వ మేడ్చల్, మాల్కాజ్గిరి, జులై 18బీ**

కడుపులో కత్తులు పెట్టుకొని కౌగిలించుకునేటోళ్ళే కనబడుతున్నారు...జాగ్రత బిడ్డ... నా జోలికి వస్తే మంచిగుండదు అంటూ మాస్ కౌంటర్ ఇచ్చారు భాజపా ఎంపీ ఈటెల రాజేందర్ శనివారం హుజూరాబాద్ బీజేపీ నాయకులు, కార్యకర్తలుశామీర్పేటలోని ఎంపీ ఈటల రాజేందర్ ఇంటికి వచ్చి సమావేశం అయ్యారు. మీటింగ్ అనంతరం మీడియాతో మాట్లాడిన ఈటల సొంత పార్టీ నేతల తీరు తో తీవ్ర విమర్శలు గుప్పించారు. గత20 ఏళ్లుగా హుజూరాబాద్ కార్యకర్తలు తన వెంటనే నడుస్తున్నారన్నారు. రాజకీయాల్లో అబద్ధాల పునాదులపై కొందరు బతుకుతున్నారని విమర్శించారు. కావాలనే కొందరు తనపై సోషల్ మీడియాలో కుట్రలు చేస్తున్నా రని ఆరోపించారు. వీధి పోరాటాలు తమకు అవసరం.లేదని అన్నారు. తమపై జరుగుతోన్న కుట్రలను తిప్పికొడదామని నాయకులు, కార్యకర్తలకు ఈటల పిలుపునిచ్చారు. హుజూరాబాద్ నుంచి నేతలు భవిష్యత్తు కార్యాచరణపై చర్చించేందుకు పెద్ద సంఖ్యలో హైదరాబాద్కు వచ్చారు. పార్టీ పదవులలో తమకు అవకాశం ఇవ్వడంలేదని, బండి సంజయ్ వర్గం పట్టించుకోవడం లేదనిారు ఈటలకు ఫిర్యాదు చేశారు.కేసీఆర్ నాకు నరకం చూపించాడు..కేసీఆర్ తనకునరకం అంటే ఏంటో చూపించారని ఈటలపేర్కొంటూ ఆనాడే నేను బయపడలేదనితాను బాజాప్తా యుద్ధం చేస్తానే తప్ప.. బేజాప్తాయుద్ధం ఏనాడూ చేయబోనని ఈటల అన్నారు. హుజూరాబాద్ త్యాగాలకు మారుపేరని.. తెలంగాణఉద్యమంలో హుజూరాబాద్ బిడ్డలు వీరోచితంగా పోరాడారని గుర్తు చేశారు. తాను పదవుల కోసం ఏనాడు పార్టీలు మారలేదని అన్నారు. 2021 ఉప ఎన్నికల్లో కొందరు నాయకులు అమ్ముడుపోయినా.. హుజూరాబాద్ ప్రజలకు తనను గెలిపించారని తెలిపారు. సమైక్యపాలనలోనూ నియోజవర్గాన్ని అభివృద్ధి చేసుకున్నాననిఅన్నారు. పార్టీ వీడిని తరువాత కూడా . తప్పుడు ప్రచారం చేస్తే ఊరుకోను..అదేవిధంగా సోషల్ మీడియాలో తమ కార్యకర్తలనురెచ్చగొడుతున్న వారిని హెచ్చరించారు. కేసీఆర్,వైఎస్ఆర్, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి లాంటి వాళ్లతో కొట్లాడిన చరిత్ర తనదని అన్నారు. కడుపులో కత్తులు పెట్టుకుని తనపై కుట్రలు చేస్తున్నారని.. శామీర్పేట్అడ్డా బీజేపీ ' అడ్డా! 'అని ఈటల నినదించారు. తనపై జరు గుతోన్న కుట్రలను పార్టీ హైకమాండ్కు ఫిర్యాదు. చేస్తానని ఈటల రాజేందర్ అన్నారు. హుజూరాబాద్లో ప్రతి వార్డు మెంబర్, సర్పంచ్ తమ వాళ్లే ఉంటారని తెలిపారు. స్థానిక ఎన్నికలను హుజూరాబాద్ ఎన్నికలా ప్రతిష్టాత్మకంగా తీసుకుంటానని అన్నారు.సెగ్మెంట్లో ఎంపీ ఎన్నికల్లో బీజేపీకి ఎక్కువ ఓట్లేవచ్చాయని.. తాను రాక ముందు హుజూరాబాద్లోఅసలు బీజేపీకి కేడర్ లేదని స్పష్టం చేశారు. అలాగేకరీంనగర్ పార్లమెంట్ లో బీజేపీకి 50 వేల ఓట్లమెజారిటీ వచ్చిందని అన్నారు. నాపై దుష్ప్రచారంచేస్తున్న వారిది కురచ మనస్తత్వమని కామెంట్ చేశారు.సర్పంచ్లకు పార్టీ బీఫామ్ అవసరం లేదని.. మావాళ్లనేపోటీలో పెడతామని ఈటల రాజేందర్ తేల్చి చెప్పారు.హుజురాబాద్ వస్తా.. మీ వెంటే ఉంటా.. మిమ్మల్ని గెలిపించుకుంటాని హామీ ఇచ్చారు. పదిరోజులకు ఒకసారి హుజురాబాద్ వస్తా ..నియోజకవర్గంలోని ప్రతి మండలకేంద్రంలో ఆఫీస్ ఉంటుందన్నారు. కార్యకర్తలు .. కుంగిపోవద్దనీ మీకు నేను అండగా ఉంటానని తెలిపారు.

# ఎరువుల షాపులను తనిఖీ చేసిన ఏఈఓ వెంకన్న

## రైతులకు ఎరువుల కొరత ఉండదు... ఏ ఓ వెంకన్న



తొవ్వ, కేసముద్రం, జూలై 19:కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న కేసముద్రం మండలంలోని పలు ఎరువుల దుకాణాలు, మరియు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సెంటర్ లను తనిఖీ చేయడం జరిగింది, వారు మాట్లాడుతూ ప్రతి ఎరువుల డీలరు యూరియా మరియు ఇతర ఎరువులను ఈపాస్ మిషన్ ద్వారా మాత్రమే విక్రయించాలని, స్టాక్ రిజిస్టర్ బ్యాలెన్స్ మరియు, గోదాం బ్యాలెన్స్, ఈపాస్ బ్యాలెన్స్ సమానంగా ఉండేటట్లు ప్రతిరోజు చూసుకోవాలని వారు సూచించారు, స్టాక్ బోర్డులు, ఇన్వైస్లు, ఓ ఫామ్సు ప్రాపర్ గా మెయింటైన్ చేయాలని వారు సూచించారు, ఎవరైనా డీలరు ఎరువుల కొరత సృష్టించిన, అధిక ధరలకు విక్రయించిన, ఎరువులు నియంత్రణ చట్టం 1985 ప్రకారం, మరియు నిత్యావసర వస్తువుల చట్టం 1955 ప్రకారం చర్యలు తీసుకుంటామని, వారు సూచించారు. వారు మాట్లాడుతూ కేసముద్రము మండలంలో, ప్రైవేటు ఎరువుల దుకాణాలు మరియు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల వద్ద యూరియా 323 మెట్రిక్ టన్నులు, డిఏపి 53 మెట్రిక్ టన్నులు ,పోటాష్ 44 మెట్రిక్ టన్నులు, సూపర్ 115 మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 534 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నది కావున రైతు సోదరులు ఎటువంటి అధైర్యపడవద్దని వారు సూచించారు, కావలసిన రైతులు ఆధార్ కార్డు తీసుకువెళ్లి, యూరియా మరియు ఇతర ఎరువులను పొందాలని వారు సూచించారు, వారు మాట్లాడుతూ ప్రస్తుతము పత్తి మరియు మొక్కజొన్న పంట 25 నుంచి 30 రోజుల వయసులో ఉన్నందున పంటలలో మోతాదుకు మించి యూరియా వాడినట్లయితే రసం పీల్చే పురుగుల బెడద, కలుపు బెడద ఎక్కువై పంటకు నష్టం జరిగే అవకాశం ఉన్నందున, యూరియా మరియు ఇతర కాంప్లెక్స్ ఎరువులను మొక్కకు కావలసిన మోతాదులోనే అందియాలని వారు సూచించారు , అదేవిధంగా వ్యవసాయ అధికారి రైతులకు నానో యూరియా మీద అవగాహన కల్పించారు.

# పూర్వ విద్యార్థులచే ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు ఘన సన్మానం

**- ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులను ప్రోత్సహించేందుకు పూర్వ విద్యార్థుల ముందడుగు.**

**- స్కూలుకు ఏ అవసరం వచ్చినా అండగా నిలుస్తామని తెలిపిన పూర్వ విద్యార్థులు**



**తొవ్వ, కేసముద్రం,జూలై 19:**

కేసముద్రం విలేజి ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో 2024 25 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను 1994 95 కేసముద్రం విలేజ్ ఎస్ఎస్సి ఫస్ట్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. శనివారం కేసముద్రం విలేజ్ నందు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు చీకటి వెంకట్రాం నరసయ్య అధ్యక్షత వహించి మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధతో చదివి పూర్వ విద్యార్థులను ఆదర్శంగా తీసుకొని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలకు చేరాలని కోరారు.కేసముద్రం విలేజ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 569 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచిన గుండెల యశ్వంత్ కి, 552 మార్కులు సాధించి స్కూల్లో ద్వితీయ స్థానంలో నిలిచిన గజ్జల రామ్ చరణ్ కి, 531 మార్పులు సాధించి స్కూల్ నందు తృతీయ స్థానంలో నిలిచిన బానోత్ శివకుమార్ ను కేసముద్రం విలేజ్ ఎస్ఎస్సి ఫస్ట్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు శాలువా, మెడల్స్, మేమెంటో మరియు నగదు ప్రోత్సాహక బహుమతులతో విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి దీకొండ భాస్కర్ మాట్లాడుతూ శిలలను శిల్పాలుగా మార్చే వ్యక్తులే మీ ముందు ఉన్న ఉపాధ్యాయులు అని అన్నారు. ప్రథమ ,ద్వితీయ తృతీయ బహుమతులు అందజేసిన పూర్వ విద్యార్థి కదిర రవీందర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా 1994 95 స్కూల్ ఫస్ట్ బ్యాచ్ ప్రథమ స్థానంలో నిలిచిన కదిర రవీందర్ మాట్లాడుతూ గురువు లేనిదే తన జీవితం లేదన్నారు. డ్రాప్ ఔట్ స్టూడెంట్ అయినా తనను అప్పటి ఉపాధ్యాయులు లక్ష్మారెడ్డి గారు గుర్తించి స్కూల్లో మళ్లీ చేర్పించడం ద్వారా తాను ఉన్నతమైన చదువులు చదువుకున్నానని విద్యార్థులు ఎవరు తమని తాము తక్కువగా అంచనా వేసుకోవద్దని ప్రభుత్వ పాఠశాలల్లోనే ఆణిముత్యాల లాంటి విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉన్నారని అభిప్రాయపడ్డారు . పూర్వ విద్యార్థి ప్రభుత్వ ఉపాధ్యాయులు హిందీ పండిట్ పాశికంటి కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు చెప్పిన ప్రతి విషయాన్ని విద్యార్థులు శ్రద్ధగా గ్రహించాలని కష్టమైనా ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలకు చేరాలని విద్యార్థులకు మార్గదర్శకత్వం చేశారు. నేను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకొని విద్య అనే ఆయుధంతో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఎదిగి కొన్ని వందల మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు అందిస్తున్నానని విద్య తనను జీవితంలో గర్వపడేలా తయారు చేసిందని తెలిపారు. పూర్వ విద్యార్థి మడిపల్లి కృష్ణమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు తమ యొక్క విద్యాభ్యాసాన్ని ఆటపాటలతో ఉల్లాసంగా ఉత్సాహంగా కొనసాగించాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా విద్యార్థులను చదివిపించడంలో ప్రత్యేక శ్రద్ధ కనబరిచి గ్రామానికి మరియు స్కూలుకు మంచి పేరు తెచ్చేలా సహకరించాలని కోరారు. పూర్వ విద్యార్థి ఊటుకూరు రాజు మాట్లాడుతూ స్కూల్ కి ఏ కష్టం వచ్చినా అందరం అండగా నిలుస్తామని ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు గారికి తెలిపారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి భాష బోయిన వెంకన్న మాట్లాడుతూ తన కుమారుడు కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివి పోలీసు ఉద్యోగం పొందాడని విద్యార్థులకు తన వంతు సహాయ సహకారాలు కూడా అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎండి సర్వర్, తుంపిల వెంకన్న, చెవుల కుమారస్వామి ,వాగ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# 90 ఏళ్లుగా తెలంగాణ జిల్లాల క్రికెట్‌కు అన్యాయం



టి సి జె ఎ సి అడ్వైజర్ పాయిరాల శరత్ యాదవ్

తొవ్వ,కేసముద్రం, జూలై 19:తెలంగాంట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఉప్పల్ స్టేడియంలో జరుగుతున్న జనరల్ బాడీ మీటింగ్ ని అడ్డుకోవడానికి ప్రయత్నించడం జరిగింది, గత 90 ఏళ్లుగా తెలంగాణ జిల్లాల క్రికెట్ కి అన్యాయం జరుగుతున్న సందర్భంగా జిల్లా క్రికెట్ కి న్యాయం చేయాలని గ్రామీణ క్రీడాకారులను గుర్తించి తగిన అవకాశాలు ఇవ్వాలని, డిమాండ్ చేస్తూ అలాగే హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాలకు 209 క్లబ్లు ఉండగా తెలంగాణ ఉమ్మడి 8 జిల్లా లకు కేవలం 8 క్లబ్బులు మాత్రమే అప్లికేషన్ ఇవ్వడం జరిగింది, దాన్ని ఖండిస్తూ తెలంగాణ జిల్లాలకు 300 క్రికెట్ క్లబ్బులు అఫిలియేషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఉప్పల్ స్టేడియం ని ముట్టడించడం జరిగింది, ఇప్పటికైనా స్పోర్ట్స్ మినిస్టర్ స్పందించి తెలంగాణ గ్రామీణ క్రీడకరులకు న్యాయం చేయాలని లేని పక్షాలు బీసీసీఐకి చెప్పి తెలంగాణ కి సపరేట్ అసోసియేషన్ కి సహకరించగలరని టి సి జె ఎ సి అడ్వయిజర్ పాయిరాల శరత్ యాదవ్ మాజీ విజ్జి ట్రోఫీ ప్లేయర్ మాజీ హెచ్ సి ఏ ప్లేయర్ కాకతీయ యూనివర్సిటీ మాజీ కెప్టెన్ మాట్లాడారు ఇట్టి కార్యక్రమం లో తెలంగాణ స్టేట్ స్పోర్ట్స్ మాజీ చైర్మన్ అల్లిపురం వెంకటేశ్వర్ రెడ్డి టి సి జె ఎ సి జిమ్మి బాబు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఏరువాక సాగు బడి కార్యక్రమం ఏర్పాటు

## మండల వ్యవసాయ అధికారి భోగ .శ్రీనివాస్



**తొవ్వ, ప్రతినిధి, ఖానాపూర్, జూలై,19:**

అశోక్ నగర్ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో, ఏరువాక-సాగుబడికార్యక్రమంలో భాగంగా, గ్రామ రైతులకు వివిధ పంటల పైన సమగ్ర యాజమాన్య పద్ధతులు అవగాహన కల్పించడం జరిగింది. దీనిలో భాగంగా, నానో డిఏపి మరియు నానో ప్లస్ ద్రవరూప యూరియా యొక్క ఉపయోగాలు వివరిస్తూ, ఇవి రెండు పర్యావరణహితమని, నేలకు ఏ విధమైన కాలుష్యాన్ని తలపెట్టవని తెలపడం జరిగింది. అలాగే, పంటలపై డిఏపి మరియు యూరియా బస్తాల రూపంలో వాడకం తగ్గించి, ద్రవరూప డిఏపి %ఽ% ద్రవ రూప నానో ప్లస్ యూరియాను పంటలపై స్ప్రేయర్ల ద్వారా మరియు డ్రోన్ల ద్వారా పిచికారి చేసుకుంటే, పర్యావరణానికి ఏ విధమైన నష్టం ఉండకుండా ఆరోగ్యమైన ,నాణ్యమైన పంట దిగుబడిని పొందవచ్చని తెలిపారు. అలాగే, ప్రభుత్వం నుండి యూరియా బస్తాల సరఫరా నిరంతరాయంగా, ప్రణాళిక బద్ధంగా ఉంటుందని, పంట దశను అనుసరించి ప్రతి రైతుకుఅందజేయబడతాయని తెలిపారు. గత వానకాలం 2024 లో, ఈ రోజు వరకు ఖానాపూర్ మండలములో రైతులకు 369 మెట్రిక్ టన్నుల యూరియా అందజేయడం జరిగింది.అదేవిధముగా ,వానాకాలం 2025, అనగా ఈ సీజన్లో, ఈరోజు వరకు 700 మెట్రిక్ టన్నుల యూరియా అందజేయడం జరిగిందని తెలిపారు. కాబట్టి రైతులు ఎలాంటి ఆందోళనలకు గురికావలసిన అవసరం లేదని, పంటలకు తగినంత యూరియా ఖచ్చితంగా రైతులకుఅందించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి, ఖానాపూర్ భోగ శ్రీనివాస్, సొసైటీ డైరెక్టర్ జాడి అచ్యుతం , రైతులు పాల్గొన్నారు.

# దళిత జర్నలిస్టుల కేసముద్రం మండల కమిటీ ఎన్నిక



**తొవ్వ,కేసముద్రం, జూలై 19:**

జర్నలిస్టుల ఐక్యవేదిక మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ కట్కూరి ప్రసాద్, కో కన్వీనర్ అంబాల కుమార్ ఆధ్వర్యంలో దళిత జర్నలిస్టుల ఐక్యవేదిక శనివారం హరిహర గార్డెన్లో మండల నూతన కమిటీ నీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కేసముద్రం మండల గౌరవ అధ్యక్షుడు పందుల రవిచంద్ర, అధ్యక్షుడు జన్ను శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సోమారపు శ్రీరాములు, ఉపాధ్యక్షులు జగన్, కోశాధికారి మిట్ట గడుపుల మహేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, సభ్యులు గా మంద విక్రమ్, చంద్రగిరి వంశీ, ని ఎన్నుకోవడం జరిగింది.



## ఒక్క ఏడాదిలో భాగ్యశ్రీ బోర్సే మూడు సినిమాలు

మాస్ మాహారాజా రవితేజ నటించిన మిస్టర్ బచ్చన్ సినిమాతో తెలుగు తెరకు కథానాయికగా పరిచయమైంది హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ అయ్యింది. కానీ ఈ బ్యూటీ మాత్రం స్పెషల్ అట్రాక్షన్ అయ్యింది. తెలుగులో చేసిన ఒక్క సినిమా నిరాశపరిచింది కానీ... ఈ అమ్మడు స్పీడ్ మాత్రం మాములుగా లేదు. చేసింది తక్కువ సినిమాలే అయినప్పటికీ చూస్తుండగానే స్టార్ బ్యూటీలను వెనక్కు నెట్టేస్తోంది. ప్రస్తుతం ఇండస్ట్రీలో టాక్ ఆఫ్ ది టాలీవుడ్ అవుతోంది ఈ బ్యూటీ. ఫస్ట్ సినిమాతోనే యాక్టింగ్, గ్లామర్ పరంగా మంచి మార్కులే కొట్టేసిన ఈ వయ్యారి.. ప్రస్తుతం దుల్కర్ సల్మాన్ సరసన కాంత సినిమాలో నటిస్తుంది. అలాగే విజయ్ దేవరకొండ జోడిగా కింగ్ డమ్ మూవీ చేస్తుంది. ఇవే కాకుండా తెలుగులో మరిన్ని ఆఫర్స్ కొట్టేసింది. ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేనితో కలిసి కొత్త ప్రాజెక్ట్ చేయనున్నట్లు తెలుస్తోంది. మొత్తానికి ఈ ఏడాదిలోనే ఏకంగా మూడు సినిమాలో అడియన్స్ ముందుకు రానుంది ఈ వ్యయారి. కింగ్ డమ్ సినిమాలో మేలో రిలీజ్ కానుంది. రామ్ పోతినేనితో చేస్తోన్న సినిమా షూటింగ్ వేగంగా జరుగుతుంది. దుల్కర్ సల్మాన్, భాగ్యశ్రీ బోర్సే నటిస్తోన్న కాంత మూవీ ఈ ఏడాది చివర్లో విడుదల కానున్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాదిలోనే మూడు సినిమాలతో బాక్సాఫీస్ వద్ద సందడి చేయనుంది.



## క్యూట్ ఫొటోలు షేర్ చేసిన పూజా హెగ్డె

బ్యూటీ పూజా హెగ్డే గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. ఒక లైలా కోసం అంటూ టాలీవుడ్ సిల్వర్ స్క్రీన్ పైకి ఎంట్రీ ఇచ్చిన ఈ చిన్నది మొదటి సినిమాతోనే మంచి ఫేమ్ సంపాదించుకుంది. ఈ మూవీ తర్వాత ఈ అమ్మడు ముకుంద సినిమాలో ఛాన్స్ కొట్టేసి ఆ సినిమాలో గోపిక పాత్రలో నటించి, తన అందంతో టాలీవుడ్ లో తనకంటూ స్పెషల్ ఇమేజ్ ఏర్పరుచుకుంది. ఇక ముకుంద మూవీ తర్వాత ఈ ముద్దుగుమ్మకు వరగా ఆఫర్స్ రావడంతో స్టార్ హీరోల సినిమాలో ఛాన్స్ కొట్టేసింది. వరసగా సినిమాలు చేస్తూ టాలీవుడ్ నే షేక్ చేసింది ఈ చిన్నది. కానీ ఈ అమ్మడు చేసిన సినిమాలన్నీ డిజాస్టర్ అవ్వడంతో పూజా క్రేజ్ తగ్గింది తెలుగులో, దీంతో బాలీవుడ్ , కోలీవుడ్ చెక్కేసి అక్కడ వరస సినిమాలతో బీజీ అయ్యింది. కొన్ని రోజుల పాటు చాలా సైలెంట్ అయిపోయిన ఈ బ్యూటీ ఇప్పుడిప్పుడే ఆఫర్స్ అందుకుంటుంది. ఓవైపు సినిమాలు, మరోవైపు స్పెషల్ సాంగ్స్ అంటూ బిజీ అయిపోయింది. ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ తన గ్లామర్ ఫొటోస్ షేర్ చేసే ఈ చిన్నది తాజాగా, పొట్టి గౌన్ లో తన అందాలతో రెచ్చిపోయింది. షార్ట్ గౌన్ ధరించి, ముద్దులతో రెచ్చిపోయింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.



## ఆ అందానికి ఎవరైనా ఫిదా అవ్వాలిందే..!

యంగ్ బ్యూటీ శ్రీలీల గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ నటి తన అందంతో ఎంతో మంది మదిని దోచింది. పెళ్లిసందడి సినిమాతో తెలుగు వెండితెరపైకి అడుగు పెట్టి తన గ్లామర్‌తో ఆకట్టుకుంది. అంతే కాకుండా మొదటి సినిమాతోనే మంచి ఫ్యాన్ బేస్ సొంతం చేసుకుంది ఈ నటి. ఈ మూవీ తర్వాత శ్రీలీలకు వరసగా ఆఫర్స్ క్యూ కట్టాయి. ముఖ్యంగా రవితేజ ధమాక సినిమాతో మంచి ఫేమ్ సంపాదించుకుంది. ఈ సినిమాలో ఈ అమ్మడు డ్యాన్స్‌కు ప్రతి ఒక్కరూ ఫిదా అయిపోయారు. ఇక ఈ సినిమా తర్వాత శ్రీలీల గుంటూరు కారం, స్కంద, భగవంత్ కేసరి, ఎక్స్ టాఆర్డినరీ బ్యాన్ ఇలా వరస సినిమాలు చేసింది. కానీ ఈ ముద్దుగుమ్మకు అదృష్టం మాత్రం కలిసి రాలేదనే చెప్పాలి. వరసగా ఆఫర్స్ వచ్చినా అవి బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ అవ్వడంతో ఒక్కసారిగా శ్రీలీల క్రేజ్ తగ్గిపోయింది. దీంతో అవకాశాలు కూడా అంతగా లేకపోవడంతో ఈ అమ్మడు కాస్త సైలెంట్ అయ్యింది. పుష్ప 2 సినిమాలో కిసక్కి అంటూ తన డ్యాన్స్ గ్లామర్‌తో తెలుగు అభిమానులను పలకరించిన శ్రీలీల మరోసారి రాబిన్ హుడ్ మూవీ ద్వారా థియేటర్లో సందడి చేయడానికి రెడీ అయిపోయింది.

## బ్లాక్ శ్యారీలో మెరిసిపోతున్న కీర్తిసురేష్

అందాల చిన్నది కీర్తి సురేష్ గురించి ఎంత చెప్పినా తక్కువే, అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. నేను శైలజా సినిమాతో తెలుగు వెండితెరకు పరిచయం అయ్యింది ఈ అమ్మడు, మొదటి సినిమాతోనే మంచి ఫేమ్ తెచ్చుకుంది. తర్వాత నాని సరసన నేను లోకల్ మూవీలో నటించి మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. ఈ సినిమా తర్వాత కీర్తికి వరసగా ఆఫర్స్ రావడంతో వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకుంటూ వరస సినిమాలు, బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకొని స్టార్ హీరోయిన్ గా ఓ వెలుగు వెలిగింది. దసరా మూవీతో పాన్ ఇండి క్రేజ్ సంపాదించుకున్న ఈ బ్యూటీ, మహానటితో ఓవర్ నైట్ స్టార్ అయిపోయింది. ఈ సినిమా తర్వాత ఈ అమ్మడు మంచి గుర్తింపు సంపాదించుకుంది. ఇక ఇటీవలే తన చిన్ననాటి స్నేహితుడిని వివాహం చేసుకున్న ఈ నటి, ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ తన గ్లామర్ ఫొటోలు షేర్ చేస్తుంది. తాజాగా ఈ చిన్నది బ్లాక్ చీరలో ఉన్న ఫొటోలను అభిమానులతో పంచుకుంది. ఇందులో కీర్తి తన ఘాటు, అందాలను చూపిస్తూ.. వయ్యారంగా, తన ఒంపు సొంపులతో యూత్ ను తెగ ఆకట్టుకుంది. ప్రస్తుతం ఈ ఫొటోస్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.



Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

ఆదివారం తేదీ: 20-07-25

www.thovva “e”paper.com

## డబుల్ బెడ్రూం ఇల్లు మాకెందు ఇవ్వరు -గ్రామస్థుల ఆవేదన



**తొవ్వ,గార్ల జూలై 19:** పూర్తిస్థాయిలో నిరుపేదలమైన మాకు ఇందిరమ్మ డబుల్ బెడ్రూం ఇల్లులు ఎందుకు ఇవ్వరంటూ మండల కేంద్రంలో పలువురు గ్రామస్తులు నిరసన తెలిపి మీడియాతో మాట్లాడారు. ఉండడానికి ఇల్లు లేక పూరి గుడిసెల్లో బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్న మాకు ఇల్లులు మంజూరు చేయలేదని గ్రామసభలో మాకు ఇల్లులు వచ్చినట్టు చెప్పి తీరా ఇచ్చే సమయానికి మీరు అర్హులు కాదని ఇల్లులు మంజూరు చేయకపోవడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తంచేశారు. అసలైన లబ్ధిదారులకు ఇవ్వకుండా ఎవరికోసం ఈ పథకాలు పెట్టారని అన్నారు. వికలాంగులకు మొదటి విడత అని మాటలు చెప్పి ఇప్పుడు వారిని గాలికి వదిలేయడం ఏమిటని ప్రశ్నించారు. ఉన్నపళంగా సర్వే నిర్వహించి అసలైన లబ్ధిదారులకు ఇల్లులు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారిలో మొగిలివెంకన్న,పచ్చిమట్ల లక్ష్మీనారాయణ,కందుకూరి నాగమణి,అంబికా, సుక్కమ్మ,మసుధ, బుషమ్మ,ముళ్ళపల్లి సావిత్రి,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కాజీపేట నుంచే ఇక రైళ్లా ఎగుమతి ...

### కాజీపేటలో రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ పరిశీలించిన రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్

### కాచిగూడ-జోధ్ పుర్ రైలు ను జెండా ఊపి ప్రారంభం...



తొవ్వ ,ప్రతినిది జులై 17 కాజీపేట నుంచే ఇక రైళ్ల ఎగుమతి ప్రారంభిస్తామని రానున్న రోజుల్లో రైళ్లను ఎగుమతి చేసే దేశంగా భారత్ ఎదగబోతోందని రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కాజీపేటలోని నిర్మాణంలో ఉన్నరైల్వే . మెగాకోచ్ ఫ్యాక్టరీ ని సందర్శించారు . ఇక్కడ ఇంజిన్లు, బోగీలు, మెట్రో రైళ్లు ను పరిశీలించారు .. ఇది దేశానికి తలమానికం కావడం



ఖాయమన్నారు. కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి కిషన్రెడ్డి, రైల్వే ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాద్ సమీపంలోని శంకర్పల్లి నుంచి కాజీపేటకు ప్రత్యేక రైలులో ప్రయాణిస్తూ కీటికీ పక్కనే కూర్చొని ప్రాంతాలను పరిశీలించారు . కాజీపేట మండలం అయోధ్యపురంలో నిర్మిస్తున్న రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ (ఆర్ఎంయూ) పనులను పర్యవేక్షించారు. అనంతరం అక్కడే విలేకరులతో మాట్లాడుతూ ఇక్కడ రూ.500 కోట్లతో పనులు ప్రారంభించామని..డిసెంబరు నాటికి నిర్మాణాలు పూర్తవుతాయని చెప్పారు. వచ్చే ఏడాదిలో తయారీ ప్రక్రియ ప్రారంభ మవుతుందని తెలిపారు. మనదేశంలో ఇప్పటికే అందు బాటులోకి వచ్చిన వందే భారత్ రైళ్లకు పెద్దఎత్తున డిమాండ్ ఏర్పడిందని.. 150 కావాలని ఆర్డర్లు వచ్చా యన్నారు. మంత్రి కిషన్రెడ్డి మాట్లాడుతూ.. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ డిమాండ్ 40 ఏళ్ల నుంచి ఉందని.. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు కూడా ప్రయత్నాలు చేశా రని గుర్తుచేశారు. మోదీ ప్రధాని అయ్యాక ఆ కోరిక నెరవేరిందన్నారు. విమానాశ్రయం విషయంలోనూ ముందడుగు పడిందని, రాష్ట్ర ప్రభుత్వం భూమిని పౌర విమానయాన శాఖకు అప్పగిస్తే.. మిగతా ప్రక్రియ వేగంగా పూర్తవుతుందని చెప్పారు. అంతకుముందు శంకర్పల్లి నుంచి కాజీపేటకు ప్రత్యేక బోగీలో వచ్చే సమయంలో కాజీపేట-బల్లార్ష మార్గంలో నాలుగో లైన్ కూడా వస్తుందని అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. హైదరా బాద్కు ప్రస్తుతం రోజూ వస్తున్న సుమారు 650 రైళ్లను 1.300కి పెంచేందుకు అవసరమైన ప్రణాళిక తయారు చేయాలన్నారు , ఈ కార్యక్ర మాల్లో శాసనమండలి వైస్ చైర్మన్ బండా ప్రకాశ్, ఎమ్మె ల్సీలు అద్దంకి దయాకర్, మీర్జా రియాజుల్ హసన్, ఏవీ ఎన్రెడ్డి, గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు, సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ భరతేష్ కుమార్ జైన్, డీఆర్ఎం లో కేశ్ విషోయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫాదర్ కొలంబో వైద్య కళాశాల గుర్తింపు రద్దు...




**తొవ్వ వరంగల్ ,జులై 20:** వరంగల్ జిల్లా కేంద్రంలోని హంటర్రోడ్డులోని ఫాదర్ కొలంబో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ (వైద్య కళాశాల) గుర్తింపును జాతీయ వైద్య కమిషన్(ఎన్ఎంసీ) రద్దు చేసింది. ఫలితంగా ఈ విద్యా సంవత్సరం అభ్యర్థులు 150 ఎంబీబీఎస్ సీట్లు కోల్పోయే పరిస్థితి నెలకొంది. 2023 లో ఫాదర్ కొలంబో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్సైన్సస్ వైద్యకళాశాల ఏర్పాటుకు ఎన్ ఎం సీ అనుమతి వచ్చింది. మొదటి, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 300 మంది ప్రస్తుతం కళాశాలలో ఎంబీబీఎస్ చదువుతున్నారు. వైద్య కళాశాలలకు ఏటా అనుమతి ఇవ్వడానికి ముందు ఎన్ఎంసీ అధికారులు ఆ కళాశాలలో కనీస వసతులు పరిశీలిస్తారు.ఈ కళాశాలను ఎన్ఎంసీ బృందం పరిశీలించే సమయంలో అధికారులకు మధ్యవర్తుల ద్వారా సంస్థ ట్రస్టీ జోసెఫ్ కొమ్మారెడ్డి రెండు దఫాలుగా రూ.66 లక్షలు చెల్లించినట్లు సీబీఐ కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఎన్ఎంసీ అధికారులు కళాశాల గుర్తింపు రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం చదువుకుంటున్న విద్యార్థుల బోధనకు ఎలాంటి ఇబ్బంది ఉండదని వైద్యవర్గాలు చెబుతున్నాయి.

## బనకచర్ల ప్రాజెక్టు అక్రమం......

### గోదావరిలో తెలంగాణ వాటను వదులుకునే ప్రసక్తే లేదు....

### బి ఆర్ ఎస్ వి రాష్ట్ర కార్యదర్శి మాచర్ల శరత్ చంద్ర...



**తొవ్వ, ప్రతినిధి, నర్సంపేట, జూలై,19:** సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమంగా నిర్మించనున్న బనకచర్ల ప్రాజెక్ట్ వలన తెలంగాణకు జరిగే అన్యాయాన్ని విద్యార్థులకు అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా నర్సంపేట నియోజవర్గం బిఆర్ఎస్వి కన్వీనర్ సదరం వినయ్,నర్సంపేట పట్టణ బిఆర్ఎస్వి అధ్యక్షులు దేవోజు హేమంత్ గార్ల ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల శరత్ చంద్ర ఈ సందర్భంగా బీఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి మాచర్ల శరత్ చంద్ర గారు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నుంచి 200 టీఎంసీల గోదావరి జలాలను రాయలసీమకు తరలించడం కోసం ఏపీ నిర్మించ తలపెట్టినఅక్రమ ప్రాజెక్టే పోలవరం-బనకచర్ల లింకు ప్రాజెక్టుపక్క రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అడుగులకు మడుగులు ఒత్తుత్తు తెలంగాణ నీళ్లను ఆంధ్ర కు దోచిపెట్టడానికి సిద్ధంగా ఉన్న రేవంత్ రెడ్డి చీకటి ఒప్పందాలకు చరమగీతం పాడాలని అన్నారు..అదేవిధంగా విద్యార్థులకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేయడం దుర్మార్గం. ఇంత వరకు స్కాలర్షిప్లు ఇవ్వలేదు. విద్యార్థులకు ఇస్తామన్న ఐదు లక్షల విద్య భరోసా కార్డు ఇవ్వలేదు. విద్యార్థినిలకు స్కూటీలు ఇవ్వలేదు. మరియు అధికారంలోకి రాగానే నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని తీవ్రమైన మోసం చేసినటువంటి మోసకారి రేవంత్ రెడ్డి.అదేవిధంగా ఎస్సీ ఎస్టీ విద్యార్థులు పది పాస్ అయితే 10 వేలు, ఇంటర్మీడియట్ పాస్ అయితే 15 వేలు, డిగ్రీ పాస్ అయితే 25 వేలు , పీజీ పాస్ అయితే లక్ష, ఏం ఫీల్, పిహెచ్డి పూర్తిచేస్తే 5 లక్షల రూపాయలు ఇస్తాను ఘోరంగా మోసం చేసిన రేవంత్ రెడ్డి సర్కార్ 6 గారంటీలకు, 420 హామీలకు తూట్లు పొడిచి ఈనాడు రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు మరియు బిజెపి ప్రభుత్వంతో అంటకాగుతూ పదవినికాపాడుకుంటున్నటువంటి మోసకారి రేవంత్ రెడ్డి.తక్షణమే గోదావరి బనకచర్ల లింకు ప్రాజెక్టును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ..లేని పక్షంలో భవిష్యత్తులో బిఆర్ఎస్ పార్టీ లక్షల మంది విద్యార్థులతో రేవంత్ ప్రభుత్వంను ముట్టడిస్తాము అని హెచ్చరించారు. బనకచర్ల ద్రోహాన్ని బద్దలు కొట్టి ఆంధ్రప్రదేశ్ జలదోపిడిని అడ్డుకొని తీరుతాం అని అన్నారుఈ కార్యక్రమంలో బాణోత్ రాకేష్, పృధ్వి, హరీష్ ,రాజు తదితరులు పాల్గొన్నారు

## కరెంట్ షాక్ ఇచ్చి చంపినా భార్య

### వివాహేతర సంబంధనికి అడ్డుతగులుతున్నాడని ఢిల్లీలో ఘటన

**తొవ్వ ,డెస్క్ :జులై 20:** ఇష్టం లేని పెళ్లిళ్లు, వివాహేతర సంబంధాల వంటి కారణాలతో భర్తలను భార్యలు అడ్డు తొలగించుకొంటున్న ఘటనలు ఇటీవలి కాలంలో వరుసగా వెలుగు చూస్తున్నాయి. తాజాగా దిల్లీలోని ఉత్తమ్నగర్లో మరో ఉదంతం బయటపడింది. నగరానికి చెందిన సుస్మిత తన భర్త కరణ్దేవ్ (36) విద్యుదాఘాతానికి గురైనట్లు ఈ నెల 13న ఆసుపత్రికి తీసుకొచ్చింది. పరిశీలించిన



వైద్యులు అప్పటికే అతడు మృతిచెందినట్లు ధ్రువీకరించారు. ఆమె మాట నమ్మి, ప్రమాదమే అని భావించిన కరణ్ కుటుంబసభ్యులు పోస్టుమార్టం అవసరం లేదని చెప్పారు. కానీ.. ఈ కేసులో సుస్మిత, కరణ్కు వరుసకు సోదరుడైన రాహుల్(24) తీరుపై అనుమానం వచ్చిన పోలీసులు శవపరీక్షకు మొగ్గుచూపారు. దీంతో కరణ్ తమ్ముడు కునాల్కు కూడా అనుమానం వచ్చి సుస్మిత ఇన్స్టా ఛాటింగును పరిశీలించాడు. అందులో ఆమె రాహుల్తో హత్య ప్రణాళిక గురించి చర్చించినట్లు గుర్తించిన అతడు ఈ నెల 16న పోలీసులకు సమాచారమిచ్చాడు. కరణ్ అడ్డు తొలగించుకునేందుకు నిందితులు తొలుత భోజనంలో 15 నిద్రమాత్రలు కలిపి ఇచ్చారు. అయినా ఊపిరి ఆగకపోవడంతో.. కరెంట్ షాక్ ఇచ్చారు. పోలీసులు నిందితులను కస్టడీలోకి తీసుకున్నారు

## వసతి గృహాలు తనిఖీ చేసిన

### తహసిల్దార్ రమేష్ బాబు, ఎం పీ డీ ఓ రాధిక

**తొవ్వ, నర్సింహులపేట, జులై. 19** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం మండల కేంద్రం లోని ఎస్సీ మరియు బిసి బాలుర వసతి గృహాలను తహసీల్దార్ జి. రమేష్ బాబు, ఎంపిడిఓ రాధిక కలిసి తనిఖీ చేశారు. వసతి గృహాలలోని మౌలిక వసతులను పరిశీలించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. స్టోర్



రూములలో వున్న నిత్యావసర వస్తువులను సైతం పరిశీలించారు. మధ్యాహ్నం భోజనం వంటలను పరిశీలించి, మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నారా లేదా అని వార్డెన్లను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ.. కష్ట పడి చదివి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని, విద్యార్థులకు హాస్టల్లో ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ అఖిల్ తదితరులు ఉన్నారు.

## యువత సన్మార్గంలో నడవాలి.....

### సీఐ. రమణమూర్తి....



**తొవ్వ,, ప్రతినిధి, నర్సంపేట ,జూలై, 19:** ఈరోజు నర్సంపేట మండలం ఇప్పల్ తండా గ్రామం సందర్శించి గ్రామస్థులతో మాట్లాడి యువత సన్మార్గంలో నడవాలని , సైబర్ నేరాల బారిన పడకూడదని, తల్లి తండ్రులు పిల్లలపై శ్రద్ధ వహించాలని కోరడం జరిగింది. అదే విధంగా గ్రామంలో గంజాయికి సంబంధించిన ఎటువంటి సమాచారం ఉన్న వెంటనే పోలీసు వారికి తెలియజేయాలని సూచించడం జరిగింది

## బావిలో పడి మహిళ మృతి....

**తొవ్వ, ప్రతినిధి, నర్సంపేట, జూలై,19:**



బావిలో పడి మహిళ మృతి....

తొవ్వ, ప్రతినిధి, నర్సంపేట, జూలై,19: బావిలో పడి మహిళా మృతిచెందిన ఘటన నర్సంపేటలో జరిగింది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం ఉదయం వరమ్మ తోట లోనిబావిలోమొలుగురి.భాగ్యమ్మ ( 65) వల్లబ్ నగర్ నర్సంపేట్ అను మహిళా తన అనారోగ్యం కారణంగా జీవితంపై విరక్తి చెంది బావిలో దూకి ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. తన కొడుకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుంది.

## పార్టీ అంతర్గత వ్యవహారాలు ఎవరు మాటాడొద్దు

### భాజపా రాష్ట్ర నాయకత్వం ఆదేశం

తొవ్వ డెస్క్ ,జులై 19: పార్టీ అంతర్గత వ్యవహారాలపై ఎవరూ మీడియాతో మాట్లాడవద్దని భాజపా రాష్ట్ర నాయ కత్వం అల్టిమేటం జారీ చేసింది .కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీ ఈటల రాజేందర్ ల వ్యవహారంలో ఏ ఒక్క నేత కూడా బహిరంగంగా మాట్లాడవద్దని హెచ్చరించింది. మీడియాతో మాట్లాడిన పార్టీ నేత లకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తామని శనివారం ఒక ప్రకటనలో పేర్కొంది.

### వసతి గృహాలపై నివేదికలు కోరిన కలెక్టరు...

తొవ్వ ప్రతినిధి జులై 17: జిల్లా లోని వివిధ సంక్షేమ శాఖ వసతి గృహాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి సమస్యలపై సమగ్ర నివేదిక అందించాలని కలెక్టర్ అద్వైత్కుమార్సింగ్ అధికారులను ఆదేశిం చారు. శనివారం ఉదయం కలెక్టర్ సంబంధిత ప్రత్యేక అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లా డుతూ ప్రభుత్వం ప్రకటించిన విధంగా మెనూ అమలు చేయాలని సూచించారు